18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య


www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 8 నవంబర్ 2024 పేజీలు 9







# చట్టసభల్లో రిజర్వేషన్లు బీసీల ఆకాంక్ష

● జన గణనలో కులగణన చేపట్టాలి ● పార్లమెంట్‌లో బి.సి బిల్లు పెట్టాలి ● బి.సిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు ● డిసెంబర్ నెలలో చలో ఢిల్లీ చేపడుతాం ● ఈనెల 24న కర్నూల్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు ● చంద్రబాబు ప్రధాని మోడీపై ఒత్తిడి చేయాలి ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జన గణనలో కులగణన చేపట్టాలని, పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టి చట్టసభలలో బి.సిలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ , బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు , ప్రైవేటు రంగంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు మిగతా 2లో












# సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయాన్ని మరింత పెంచేలా కృషి

## 67 మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయాన్ని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అన్నారు. గురువారం వివేకానంద నగర్ లోని తన నివాసంలో 67 మంది బాధితులకు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృాఎషి చేస్తున్నదని గాంధీ అన్నారు. ఆర్థిక స్తోమత లేక అనారో గ్యాల బారిన పడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు ఎంతగానో దోహదపడు తున్నదన్నారు. ఇందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎన్నో వందలాది కుటుంబాలను తాము ఆదుకు న్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సహాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృాఎషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని త్వరలోనే కలిసి వినతిపత్రాన్ని అందజేస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలోనా యకులు సంజీవ రెడ్డి ,అక్తర్, శ్రీనివాస్ ,పోతుల రాజేందర్ ,కాశినాథ్ యాదవ్ , ఎండీ ఇబ్రహీం, అష్రాఫ్, అనిల్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ పంతులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టేకుల ప్రవీణ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అయన ప్రవీణ్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారుల దృాఎష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృాఎషి చేయాలని సూచించారు.కార్తీక మాసం.. ఆలయాలను సందర్శించిన కొలన్ శ్రీనివాస్ రెడ్డికార్తీక మాసం నేపథ్యంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి గురువారం పలు ఆలయాల సందర్శించారు. శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ శిరిడి సాయిబాబా వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో.. కార్తీక స్నానం, ఆలయ దర్శనం, దాన ధర్మాలు, ఉపవాస దీక్షలు, వన భోజనం, దీపారాధన తదితర కార్యక్రమాలు చేపట్టడం ఎంతో శుభ పరిణామం అని తెలిపారు.

## ఈక్విటీ షేర్ల కేటాయింపుకు ఆమోదం తెలిపిన పీసీ జువెలర్స్పీసీ జువెలర్స్

హైదరాబాద్, మేజర్ న్యూస్: పీసీ జువెలర్స్ లిమిటెడ్ బోర్డు వారెంట్ల మార్పిడి ద్వారా ఈక్విటీ షేర్లను కేటాయిం చడాన్ని ఆమోదించింది. 3,38,85,000 షేర్లను 35 మంది నాన్-ప్రొమోటర్, పబ్లిక్ కేటగిరీకి చెందిన వ్యక్తులకు కేటాయించింది, వీరంతా తమ వారెంట్లను ఈక్విటీ షేర్లుగా మార్పిడి చేసుకున్నారు. ఈ మార్పిడి కోసం ఒక్కో షేరుకు రూ.42.15 చొప్పున మొత్తం రూ. 142.82 కోట్ల మేర మొత్తాన్ని అందించారు. 2024 సెప్టెంబర్ 30తో ముగిసిన అర్థ సంవత్సరం లో కంపెనీ అద్భుత ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. వినియోగదారుల డిమాండ్, స్టోర్ సందర్శనలు పెరగడంతో కంపెనీ ఆదాయం, లాభాలు గణనీయంగా వృాఎద్ధి చెందాయి. క్యూ2ఎఫ్ వై25లో కంపెనీ ఆదాయం రూ. 505 కోట్లకు చేరుకుంది, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 1430% పెరుగుదల. ఇబిఐటిడిఏ రూ. 129 కోట్లు కాగా, పన్ను ముందలి లాభం రూ. 124 కోట్లు నమోదైంది. హెచ్1ఎఫ్ వై 25లో ఆదాయం 797% వృాఎద్ధితో రూ. 906 కోట్లకు చేరుకుంది. ఇబిఐటిడిఏ రూ. 218 కోట్లు, పన్ను ముందలి లాభం రూ. 207 కోట్లు. ఈ అర్థ సంవత్సరంలో కంపెనీ, బ్యాంకులతో తన ఒప్పందాలు సవ్యంగా పరిష్కరించుకోవడానికి ముందడుగు వేసింది. 14 బ్యాంకుల కన్సార్టియంతో సెప్టెంబర్ 30న ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం పీసీ జువెలర్స్ తన లెండర్లకు చెల్లింపులు చేయడం ప్రారంభించింది. ప్రమోటర్ గ్రూప్ సంస్థలు వారెంట్ల లో పెట్టుబడి పెట్టడం ద్వారా ఈ నిధులు సమకూర్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ అన్ని సానుకూల పరిణామాల వలన, పీసీ జువెలర్స్ తన అభివృాఎద్ధి, లాభాల దిశగా మరింత నిబద్ధత తో ముందుకు సాగుతోంది.

## బాలాజీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ పార్కును ప్రారంభించిన చంద్రశేఖర్ రెడ్డి





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ పార్కును జెమిని ఎడిబుల్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో సంస్థ ఇండియా గ్రూపు వైస్ ప్రెసిడెంట్ అక్షయ చౌదరి, ఇండియా సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో రెండు కోట్ల 76 లక్షల రూపాయల వ్యయంతో ఫ్రీడమ్ పార్క్ ను అభివృాఎద్ధి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వీటిలో జాగింగ్, వాకింగ్ ట్రాక్, యాంఫీథియేటర్, కమ్యూనిటీ సమావేశాల కోసం కవర్లనులతో పాటు పిల్లలు ఆడుకునేందుకు సేద తీరేందుకు అన్ని రకాల వసతులను కల్పించినట్లు వారు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఫ్రీడం ఆయిల్ ఎంతగానో ప్రజల నుండి ఆదరణ పొందుతుందని వారి ఆరోగ్యానికి తమ కంపెనీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. దీనిలో భాగంగానే కూకట్ పల్లి జోనల్ పరిధిలో బాలాజీ నగర్ లో ఈ పార్కును ప్రారంభించినట్లు వారు తెలిపారు.

# చట్టసభల్లో రిజర్వేషన్లు బీసీల ఆకాంక్ష

**మొదటి పేజి తరువాయి :** రిజర్వేషన్లు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆంధ్రప్రదేశ్ బి.సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో అన్ని జిల్లాల అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృాఎష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాధికారంలో వాటా పంచకుండా బీసీలకు ఎన్ని రోజులు అన్యాయం చేస్తారని ప్రశ్నించారు. అన్ని రంగాలలో అభివృాఎద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో ఈడబ్ల్యూఎస్ బిల్లు పెట్టి ఆఘ-మేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టారు. కాని బి.సి లకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని 30 సం.రాలుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. దేశ రాజకీయ రంగంలో బి.సి లు 14 శాతం దాటలేదంటే బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. 29 రాష్ట్రాలలో 16 రాష్ట్రాల నుండి ఒక్క బి.సి. పార్లమెంట్ సభ్యులు లేరు.అలాగే ప్రస్తుత లోక్ సభలో 545 లోక్ సభ సభ్యులలో బి.సి లు కేవలం 96 మంది మాత్రమే ఉన్నారు. తెలంగాణ లో 119 , లు ఉంటే బి.సి లు కేవలం 22 మంది మాత్రమే ఉన్నారు. తెలంగాణ రాష్టంలో 33 జిల్లాలు ఉండగా 18 జిల్లాల నుంచి ఒక్క బి.సి శాసనసభ్యులు లేరు. ఆంధ్రప్రదేశ్ 175 మంది ఎమ్మెల్యేలు ఉండగా బీసీ 40 మంది దాటడం లేదన్నారు. రాష్ట్రంలో 112 బి సి కులాలు ఉండగా 104 కులాలు ఇంతవరకు అసెంబ్లీ గడప తొక్కలేదు.పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రాతిపదికన 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలన్నారు. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు.బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ /బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని తెలిపారు. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై డిసెంబర్ నెలలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా ఢిల్లీకి తరలి పార్లమెంటును ముట్టడిస్తామని వెల్లడించారు. దీనికోసం అన్ని రాష్ట్రాలు పర్యటించి ఈనెల 24న కర్నూలులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో ఏపీ సంక్షేమ సంఘం కన్వీనర్ వై నాగేశ్వరరావు, ఏపీ ఇన్చార్జి మహిళా విభాగం అధ్యక్షురాలు నూకాలమ్మ, జాతీయ కన్వీనర్ గుజ్జ కృాఎష్ణ , నీలా వెంకటేష్, రామకృాఎష్ణ, అనంతయ్య, మోడీ రాందేవ్, రాజేందర్, భూపేష్, సాగర్, వర్రపసాద్, గురుమూర్తి ,చక్రధర్, శ్రీవాణి, లీల ,గీత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్యప్రేమను పెంచే సాహిత్యం రావాలి



ముషీరాబాద్ /రవీంద్ర భారతి, మేజర్న్యూస్ : తెలంగాణ రచయితల సంఘం (జంటనగరాల శాఖ)ఆధ్వర్యంలో వర్తమాన జీవితం వచన కవితాని ర్మాణం –పై సదస్సు రవీంద్రభారతిలో నిర్వహిం చారు. తెలంగాణ సాహిత్యఅకాడమీ తొలి అధ్యక్షుడు డా.నందిని సిధారెడ్డి మాట్లాడుతూ ప్రజల మధ్య ద్వేషం నెలకొని ఉందని, ప్రేమను ప్రజల మధ్య పెంచేలా రచనలు రావాలని సూచించారు. విలువల కోసం సమాజ అభ్యున్నతికోసం కవిత్వం రావాలని,సమా జంలో శాంతికి మన రచనలు దోహదపడాలని కోరారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.మామిడి హరిక్రిష్ణ మాట్లాడుతూ టెక్నాలజీ ఉపయోగించుకని కవులు, రచయితలు తమ రచనలను వ్యాప్తి చేసుకోవాలని సూచించారు. రచనలకు మార్కెటింగ్ ఎలా చేసుకోవాలో టెక్నిక్స్‌ను అవలంభించాలని కోరారు. సంప్రదాయ వేదికలు కాకుండా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు.తెలుగు సాహిత్యంలో యువరచయితలు,కవులు పాపులర్ అవుతున్నారని, వారి రచనలు ఆమెజాన్ లో గొప్పగా అమ్ముడవుతున్నాయని, విభిన్నకథాంశాలతో కొత్తతరహా శైలితో మన యువ రచయితలు దేశంలో ఏ రచయితలకు తీసిపోరని,గొప్ప సాహిత్యం వస్తుందని పేర్కొన్నారు.కందుకూరి శ్రీరాములు,బెల్లంకొండ సంపత్ సభను సమన్వయం చేసారు.

# తప్పుడు ప్రచారాల ద్వారా వైద్య వ్యవస్థపై ప్రజలు నమ్మకం కోల్పోతారు

## • మెడికవర్ యాజమాన్యం • జూనియర్ డాక్టర్ నాగ ప్రియ మృతిపై వివరణ ఇచ్చిన, వైద్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్: లివర్ డ్యామేజ్, ఆర్గాన్స్ ఫెయిల్యూర్ తోనే నాగ ప్రియ మృతి ,ఠాగూర్ సినిమా తరహా హాస్పిటల్ సంఘటన అంటూ వచ్చిన దుష్ప్రచారాన్ని, వైద్య సేవలను నిర్వీర్యం చేసేలా వచ్చిన వార్తలపై మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు తీవ్రంగా ఖండించారు. బుధవారం మాదాపూర్ మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ,మరణించిన జూనియర్ డాక్టర్ నాగ ప్రియ (28)మృతిపై ఆస్పత్రి వైద్యులు వివరణ ఇచ్చారు.ఠాగూర్ సినిమాను తలపించేలా మెడికవర్ ఆస్పత్రిలో డెడ్ బాడీకి చికిత్స, బాధితుల వద్ద నుంచి డబ్బులు తీసుకుని మృతదేహాన్ని అప్పగించారంటూ,పలు మీడియా లో వచ్చిన కథనాలను మెడికవర్ వైద్యులు, యాజమాన్యం తీవ్రంగా ఖండించారు. నాగ ప్రియ క ఫుడ్ పాయిజన్ కావడంతో, ఆమెకు దగ్గర లోని ఆస్పత్రిలో చికిత్స పొందారని, అక్కడ ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో, ఓ పెద్ద ఆస్పత్రికి తరలించారని తెలిపారు. అక్కడి నుండి ఓ వైద్యుడి రిఫరెన్స్ ద్వారా మెడికవర్ ఆసుపత్రికి వద్దకు వచ్చారని ,అప్పటికే ఆమె పరిస్థితి క్రిటికల్ గా ఉందన్నారు. ఆమె బ్రతకడానికి కేవలం 20 శాతం మాత్రమే ఛాన్స్ ఉందని తెలిపారు. వైద్యులుగా ప్రతీ పేషేంట్ ను బతికించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని అందులో భాగంగానే నాగలక్ష్మి ని జాయిన్ చేసుకున్నామని డాక్టర్లు వెల్లడించారు.ఆమె పరిస్థితిపై ఆమె కుటుంబ సభ్యులతో ముందుగానే మాట్లాడినట్లు తెలిపారు. ప్లాస్మా ఛేంజ్ చేయాల్సి ఉందని ఆ విషయాలన్నీ ముందుగా కుటుంబ సభ్యులకు వివరించిన తర్వాతనే ఆమెకు సరైన వైద్యం అందించామ న్నారు. కానీ అప్పటికే ఆమె లివర్ ఫంక్షన్ పాడైందని, మల్టీ ఫుల్ ఆర్గాన్స్ ఫెయిల్ అవడంతో ఆమె మృతి చెందారని తెలిపారు. డబ్బుల కోసం పేషేంట్స్ బంధువులను ఎలాంటి ఇబ్బందులు పెట్టలేదని, చనిపోయాక ఆమెకు ఎలాంటి వైద్యం అందించలేదని మెడికవర్ ఆస్పత్రి వైద్యులు స్పష్టం చేశారు. ఈ ఘటన ను కొందరు కావాలనే ఠాగూర్ సిండ్రోమ్ ను సృష్టించి తమపై తప్పుడు ప్రచారాన్ని సృష్టించారని మండిపడ్డారు. వైద్యరంగంలో నమ్మకమే ముఖ్యమని, డాక్టర్ల పై నమ్మకం ఉంటేనే పేషెంట్ను బాగుచేయగలమని కితాబిచ్చారు. ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల డాక్టర్లు సరైన ప్రాక్టీస్ చేయలేరని, ఈ లాంటి ప్రచారాల ద్వారా వైద్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు. ఇలాంటి ప్రచారం సరైనదికాదని మెడికవర్ వైద్యులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ రెడ్డి,డాక్టర్ సతీష్ కైలాశం,డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, డాక్టర్ ఉమాపతి,డాక్టర్ మితిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగికి ఆర్థిక సాయం




హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డిపో –2లో డ్రైవర్‌గా పని చేస్తున్న మోహన్ నెల రోజులుగా తలనొప్పితో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరీక్షించిన డార్టర్లు ఆయన తలకు ఉన్న వ్యాధితో జీవిత కాలంలో ఇలానే తలనొప్పి ఉంటుందని, మందులు వాడాల్సిందేనని చెప్పారు. విషయం తెలుసుకున్న డిపోలోని తోటి ఉద్యోగులు మోహన్ కుటుంబ పోషణ, పిల్లల చదువుల కోసం అందరూ కలిసి రూ.1.55 లక్షలను విరాళాలు వేసుకుని గురువారం డిపో మేనేజర్ శ్రీనివాస్ రావు, సహాయ మేనేజర్ రమాదేవి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. రాబోయే రోజుల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌సీరెడ్డి, బీఎంఎస్ రెడ్డి, శెట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9-10 తేదిల్లో దేవర కరుణాకర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్-ట్రస్ట్ చైర్మన్ దేవర వంశీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మాజీ కార్పొరేటర్,బి.జె.పి. సీనియర్ రాష్ట్ర నేత స్వర్గీయ దేవర కరుణాకర్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జనహిత్ చారిటెబుల్ ట్రస్ట్ తరపున కార్వాన్ నియోజకవర్గంలోనున్న క్రీడాకారు లను ప్రొత్సహించేందుకుగాను ప్రత్యేకంగా నియోజకవర్గంలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించి,ఎందరో క్రీడాకారులను ప్రొత్సహించే వారని,ఆయన జ్ఞాపకార్థం నవంబరు 9,10వ తేదిల్లో గుడిమల్కాపూర్ తాళ్ళగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో జనహిత్ చారిటెబుల్ ట్రస్ట్ తరపున “దేవర కరుణాకర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు దేవర కరుణాకర్ తనయుడు,ట్రస్ట్ చైర్మన్,బి.జె.వై.ఎం. సెంట్రల్ జిల్లా కార్యదర్శి దే వర వంశీ తెలిపారు. గురువారం ఉదయం శారదానగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవర వంశీ మాట్లాడుతూ బి.జె.వై.ఎం. ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లు ఈనెల 8వ తేదిన సాయంత్రం 5.00 గంటలవరకు తాళ్ళగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,ఈనెల 9వ తేదిన ఉదయం 10.00 గంటలకు క్రికెట్ టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటోలో 25ఏళ్ళలోపు యువకులు పాల్గొనవచ్చని ఆయన చెప్పారు. తన తండ్రి దేవర కరుణాకర్‌గారు కార్వాన్ నియోజకవర్గంలోనున్న క్రీడాకారులకు ఎంతో అండగా నిలిచి, వారిని ఎంతో ప్రొత్సహించేవారని, గతంలో మెహిదీపట్నం డివిజన్,గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్‌గా గెలిచి,స్థానిక ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి,స్థానిక ప్రజలు ఏదుర్కొంటున్న సమస్యలపై పోరాటంచేసి,వారి సమస్యలను తీర్చి తనవంతు ఎంతో సేవలు అందించి,స్థానిక ప్రజల్లో చెరగని ముద్రను సంపాదించుకున్నారని ఆయన గుర్తు చేశారు. ఆయన ఆశయంకోసం ఆయన కుమారుడిగా గుడిమల్కాపూర్ డివిజన్ ప్రజలు ఏదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో తనవంతు శక్తి వంచన లేకుండా పాటుపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేవర కరుణాకర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొని, క్రికెట్ టోర్నమెంట్‌ను దిగ్విజయం చేయాలని దేవర వంశీ కోరారు.

# నిలువ చోటు లేదు..!



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ పరిధిలోని భాగ్యలత కాలనీ వద్ద ఏర్పాటు చేసిన బస్టాండ్ ఇటీవల రోడ్డు విస్తరణలో భాగంగా తీసి వేశారు. ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు ఒకవైపు పూర్తి కాగా, మరో వైపు చివరి దశకు చేరుకున్నాయి. దీంతో బస్టాండ్ ఉన్న చోట నిలువ చోటు లేదు, రోడ్డుపైనే నిలబడాల్సి వస్తుందని ప్రయాణికులు అంటున్నారు. మధ్యాహ్నం సమయంలో ఎండకు నిలబడలేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రయాణికుల కోసం తాత్కాలిక షెడ్డు అయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మరోవైపు బస్టాండ్ లేకపోవడంతో బస్సులు కూడా రెగ్యులర్‌గా నిలిపే చోట బస్సులు ఆపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఆల్వాల్‌లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నూతన భవనాన్ని పరిశీలించిన విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని స్థానిక కార్పొరేట్వర్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి డివిజనల్ మెడికల్ హాస్పిటల్ అధికారి రఘునాథ్ స్వామి, డిప్యూటీ డి. ఎమ్. హెచ్. అధికారి శోభారాణి స్థానిక డాక్టర్ యాకన్దర్ రెడ్డి లతో కలసి గురువారం పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆల్వాల్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పురాతనమై పోవడం ఆల్వాల్ లో పెరుగుతున్న ప్రజలకు అనుగుణంగా ఆరోగ్య అవసరాలకు సరిపడా వసతులు కల్పించేందుకు అవసరమైన విస్తీర్ణం, లేకపోవడం తో చాలా మంది గర్భిణీ స్త్రీలు ఇతర ఆసుపత్రులకు వెళ్ళవలసి వచ్చేదని, అట్టి పురాతన భవనం ప్రక్కనే నూతన భవనం ప్రజల ఆరోగ్య అవసరాలకు అవసరమగు వసతులు ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన భవనాన్ని ఈ నెల 18 వ తారీఖున ప్రారంబోత్సవం ఉన్నందున అసంపూర్ణంగా మిగిలిపోయిన పనులను పూర్తి చేసి సహకరించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. భవన పరిసర ప్రాంతాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ‘రాష్ట్రంలో బీజేపీకి మంచిరోజులు’



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః బీజేపీకి రాష్ట్రంలో మంచి రోజులు వచ్చాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బీజేపీ సంఘటన్‌పర్వ్ రాష్ట్ర వర్క్‌షాప్ విజయవంతంగా జరిగింది.బీజేపీ సంస్థాగత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతామూర్తి ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు.కార్యకర్తలో కొత్త జోష్ నిండిందని,ఈ సంస్థాగత ఎన్నికల బీజేపీ ని రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చేందుకు వ్యూహాత్మకంగా పనిచేస్తుందన్నారు.రాష్ట్రంలో బీజేపీని సంస్థాగతంగా బలోపేతం చేసి ప్రజలకు చేరువ చేయడమే తమ ప్రతి కార్యకర్త లక్ష్యమని బీజేపీ సంస్థాగత ఎన్నికల జాతీయ కన్వీనర్ రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్ పేర్కొన్నారు.,కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎంపీ డీకే అరణ,లక్ష్మీనారాయణ,ఏలేటి మహేశ్వర్‌రెడ్డి,ఎన్. రాంచందర్‌రావు,సుధాకర్‌రెడ్డి,, తెలంగాణ బీజేపీ ఇన్‌ఛార్జ్ చంద్రశేఖర్ తివారి పాల్గొన్నారు.రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులు 33 జిల్లాల నుండి హాజరయ్యారు.వెంకటరెడ్డి, కళ్యాణం గీతారాణిఈ వర్క్‌షాప్‌ను విజయవంతంగా సమన్వయం చేసారు.

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS .AT: HYDERABAD
O.S.NO. 5044 OF 2024
Between:
1. Gutha Bhagya Latha Reddy, W/O. G. Devender Reddy, Aged about 55 years, Occ: House Hold, 2. Gutha Sujan Reddy, S/O. G.Devender Reddy, Aged about 40years, Occ: Software Engineer 3. Gutha. Sravanthi Reddy, W/O.B.V.Subba Reddy, D/o G.Devender Reddy, Aged about 38 years, Occ: Doctor
4. G.Nikhitha Reddy, W/O. Srideep Reddy, D/O.G.Devender Reddy, Aged about 36 years, Occ: Software Engineer, all are of resident of H.N0.16-10-228/7/7, Old Malakpet, Hyderabad-36 ...Plaintiffs
and
The Tahsildar, Amberpet mandal
2. All concerned ...Defendants
All concerned
Please take notice that the above Plaintiffs have filed the above suit for Declaration to declare the plaintiffs are the legal heirs and successors of the Late Gutha Devender Reddy, S/0. Late Gutha Hanumanth Reddy who died intestate on 01-04-2024, and the above case is posted on 28-11-2024 at 10-30 a.m.
That if any person or persons having any objections or claims, interest they may appear before the Hon'ble XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS .AT: HYDERABAD, either in person or through an Advocate on 28-11-2024 at 10-30 a.m., failing which the matter will be decided basing on the documents available on record.
( BY ORDER OF THE HON'BLE COURT)
Y.AMARENDER REDDY
P.SARASWATHI & T.SAILAJA RANI
ADVOCATES Office: P.NO. 94, B.N.Reddy Nager Vanasthalipuram, Opp: Andhra Bank Ranga Reddy District-Telangana-70

IN THE COURT OF THE HON'BLE XIV M.M. COURT cum JUNIOR CIVIL JUDGE :: RANGA REDDY DISTRICT : AT HAYATH NAGAR
O.S.No. 787 of 2024
Between:-
Karnati Balaiah & others ...Plaintiffs
AND
1. The Tahsildar, Abdullapurmet Mandal,
2. All Concerned ...Defendants
To
All Concerned,
Please take notice that the above named Plaintiffs filed the above O.S. to declare them as absolute owner and possessor of suit schedule property, as well as to declare the Plaintiffs herein as Legal Heirs of their father late Karnati Pedda Narsimha Narsimha S/o late Shiva Ramulu, who died on 14-04.2020 and their mother late Smt.Kamati Venkatamma W/o Karnati Pedda Narsimha @ Narsimha, who died on 30-05-2024 and the matter is posted to 21-11-2024 for appearance and objections, if any, as such if any person/s is/are having any objection/s, they may appear before the Hon'ble XIV M.M Court cum Junior Civil Judge, R.R.DistrIct, at Hayath Nagar, on 21-11-2024 at 10-30 A.M. either In person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits.
SCHEDULE OF PROPERTY
All that part and parcel of Plot No.116, Northern Part In Survey No.2/1 P, admeasuring 200 square yards or 167.2 square meters, out of 400 square yards, situated at Batasingaram Village and Grampanchayath, Abdullapurmet Mandal, Ranga Reddy District, bounded by :- North 40'.0- wide road. South : Plot No 116, Southern Part. East Plot No.103, West : 30' wide road,
// By order of the Court //
T SATYANARAYANA Advocate
Plot No A34, Smut Colony, Vanasthalipuram. Hyd.500070
Cell 9989894094

# గీతంలో పరిశోధనా పద్ధతులపై కార్యశాల

## ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ సౌజన్యంతో ఏర్పాటు








హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ సోషల్ సైన్సెస్ లో పరిశోధనా పద్ధతులపై పదిరోజుల కార్యశాల ను నవంబర్ 4 నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తోంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వారికి అత్యుత్తమ పరిశోధనలు చేపట్టడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించేందుకు లక్షించారు. సమర్థవంతమైన పరిశోధన ప్రణాళిక, అమలు, విశ్లేషణకు సంబంధించి సమగ్ర అంతర్దృష్టులతో పరిశోధకులు, విద్యావేత్తలు,నిపుణులను శక్తి వంతం చేయడానికి ఈ కోర్సును రూపొందించారు. ఇందులో పాల్గొనేవారు క్రమ బద్ధమైన సాహిత్య సమీక్షలు, పరిశోధన రూపక ల్పన, డేటా సేకరణ, విశ్లేషణ పద్ధతులు,నైతిక పరిశీలనలు ,అవసరమైన సాఫ్ట్ వేర్ సాధనాలతో ఆచరణాత్మక శిక్షణ పొందుతున్నారు. పరిశోధ నను బాధ్యతాయు తంగా నిర్వహించడం, వివిధ రకాల సమాచార విశ్లేషణ,పరిశోధనా రూపకల్పన,

సాంకేతిక శిక్షణ, నమూనా పరిణామం నిర్ధారణ, అనులేఖనం, సమాచర సేకరణ వివరాలు పొందుపరచే విధానాలపై సదస్యులకు మంచి అవగాహన ఏర్పాటు చేయనున్నారు. పలు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలకు చెందిన నిపుణులు ఈ కార్యశాలలో వక్తలుగా పాల్గొని తమ అనుభవాలు, పరిశోధనా పద్ధతులపై పరిశోధక విద్యార్థులకు మార్గదర్శనం చేస్తున్నారు. ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజ్ నుంచి ప్రొఫెసర్ ఆర్.కె.మిశ్రా, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ మహ్మద్ అబ్దుల్ అజీమ్, ఓపీ జిందాల్ గ్లోబల్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ రూపేష్ కుమార్, సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ శివోహం సింగ్, వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్ స్టిట్యూట్ నుంచి డాక్టర్ నిత్య సుందర్ నందా వంటి పలువురు విద్యావేత్తలు ప్రధాన వక్తలుగా ఆయా ఎంపిక చేసిన అంశాలపై ప్రసంగిస్తూ, పరిశోధక విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. మనదేశం లోని పలు ఐఐటీలు,ఎన్ఐటీలు, కేంద్రీ య విశ్వవిద్యాల యాలకు చెందిన దాదాపు 30 మంది పరిశోధక విద్యార్థులు ఈ కార్యశాలలో పాల్గొని,తమ పరిశో. దనా ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లేందు కు తగిన నైపుణ్యాలను అలవరచుకు ంటున్నారు. ఈ కోర్సు సహ సంచాలకుడు డాక్టర్ మనోజ్ కుమార్ పర్యవేక్షణ లో, డాక్టర్ కె.రఖా, డాక్టర్ శోభా మిశ్రాలు సమన్వయం చేస్తున్నారు. ఈ కోర్సు కేవలం నేర్చుకునే మెథడాలజీల గురించి మాత్రమే కాకుండా నైతిక పరిశోధన పద్ధతులు, మెథడాలాజికల్ కఠినత యొక్క సంస్కృతిని పెంపొందించడం గురించి కూడా విశదపరుస్తోందని కార్యశాల డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా తెలియజేశారు.సాంఘిక శాస్త్రాల రంగా నికి అర్ధవంతంగా దోహదపడే తదుపరి తరం పరిశోధకులను అభివృద్ధి చేయడానికి ఇది ఉపకరిస్తుందన్నారు. వచ్చే గురువారం ఈ కార్యశాల ముగింపు వేడుక నిర్వహించి, ఆసక్తిగా పాల్గొన్నవారికి ప్రశంసా పత్రాలను పంపిణీ చేయనున్నారు.

## ఛత్ పూజ అనేది ఆదిశక్తి సూర్యుని ఆరాధించే పండుగ : కె.పి.విశాల్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఛత్ పూజ అనేది ఆదిశక్తి సూర్యుని ఆరాధించే పండుగ అని కె.పి.విశాల్ గౌడ్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఫాక్స్ సాగర్ కట్ట వద్ద, చెత్ పూజా సేవాసమితి వారు నిర్వహించిన చత్ పూజా కార్యక్రమానికి, వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ విచ్చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెత్ పూజా సేవా సమితి అధ్యక్షులు సంతోష్ శర్మ, సభ్యులు ముకుల్ సింగ్, ప్రిన్స్ మిశ్రా, రితేష్ శర్మ, చందన్ గుప్తా, అనిల్ తివారి, వినయ్ శ్రీ వాస్తవ్, శివ్ జీ, సుభాష్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజిలి కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబాలాజీ వైన్స్ షాపు వద్ద గుర్తుతెలియిని మృతదేహం

● నుదుటిపై గాయాలు ● బట్టలపై రక్తం మరకలు



జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన లోని శ్రీబాలాజీ వైన్స్ షాపు వద్ద ఓ గుర్తుతెలియని మృతదేహన్ని జవహర్నగర్ పోలీసులు గమనించారు. సుమారు 40 ఏళ్ల లోపు వ్యక్తి తెల్లటి, నలుపు రంగు షర్టు, బ్లూ కల్లర్ నైట్ ప్యాంట్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. వైన్స్ షాపు క్లినింగ్ చేసే వ్యక్తి బియ్య నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్హెచ్ఓ ఎస్ సైదయ్య తెలిపారు. మృతుడి నుదుటిపై గాయాలు, షర్టుపై రక్తం మరకలు ఉండడంతో వైన్స్ షాపులోని సీసీ పుటేజ్ పరిశీలిస్తున్నామన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

**ఆకుల సతీష్**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూమి ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో గురువారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో డిప్యూటీ ఎమ్మార్వోకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 165, రెడ్డి అవెన్యూ అనుకొని బడ భారీ నిర్మాణం అనుమతులు పొందడానికి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 109 లో దాదాపు 500 నుంచి 800 గజాలు ఆక్రమించుకొని, తప్పుడు అనుమతులు తెచ్చుకోవడమే కాకుండా రెవెన్యూ మ్యాప్ లో 2019లో అప్పటి ఎమ్మార్వో పద్మప్రియ ఇచ్చిన మ్యాప్ లకి 2023లో ఎమ్మార్వో సురేంద్ర ఇచ్చిన స్కెచ్ ప్లాన్ కి చాలా వ్యత్యాసం ఉందన్నారు. అదేవిధంగా బిల్డర్ కు అనుకూలంగా సర్వే నెంబర్109 ప్రభుత్వ భూమిని కొత్త ప్రైవేట్ భూమిలో చూపించి లబ్ధి చేకూర్చడంపై పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 332, నిజాంపేట్ మల్లన్న గుడి వద్ద ఆరుగురు వ్యక్తులు ప్రభుత్వ భూమి దాదాపు 39 గుంటలు కబ్జా చేసుకుని 20 పైచిలుక షావులు వేసుకొని కిరాయి వసూసులు చేస్తూ దర్జాగా అనుభవించడంపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరారు. అలాగే సర్వే నెంబర్ 233/13 ప్రభుత్వ భూమి 500 గజాల వరకు ఆక్రమించుకొని, తప్పుడు సర్వే నెంబర్ 283/పి చూపిస్తూ అనుమతులు పొందడమే కాకుండా సెప్టెంబర్ 2024 నుండి రెవెన్యూ అధికారుల సహకారంతో నిర్మాణం చేయడమే కాకుండా ఫిర్యాదు చేసిన కూల్చివేతలు చేయకుండా బిల్డర్ కోర్టు నుంచి స్టే ఉత్తర్వులు తెచ్చుకునే విధంగా సహకరించే వైఖరిపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి, ముఖేష్ గౌడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రితో మాట్లాడి జలమండలి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హామి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత పది ఏండ్లుగా పెండింగ్ లోఉన్న జలమండలి కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి కృషి చేస్తానని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు గురువారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఐ.ఎన్.టి.యు.సి అనుబంధ జలమండలి కాంగార్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను యూనియన్ నేతలు, కార్మికులు కలిశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను వివరించారు. జలమండలి ఉద్యోగుల ప్రభుత్వ హెల్త్ కార్డ్స్ జారీ, ఖాళీగా ఉన్న 3000 పోస్టుల భర్తీ, అప్గ్రేడ్ ప్రమోషన్లలు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్దీకరణ వంటి సమస్యలను అయన దృష్టికి తీసుకెళ్లి, త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తీసుకరావాలని కోరారు. వీటిపై ఆయన స్పందించి మాట్లాడుతూ .. త్వరతగతిన జలమండలి కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. 2013 సంవత్సరంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం 650 మంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పెర్మనెంట్ చేసిందని అయన గుర్తు చేసారు. కాంగ్రెస్ ప్రబుత్వాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కరావౌతాయని తెలిపారు. కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కరానికి శక్తివంచనలేకుండా కృషి చేసి, ఐ.ఎన్.టి.యు.సి బలోపితం చేయాలని కోరారు. వచ్చే జలమండలి గుర్తింవు కార్మిక సంఘం ఎన్నికలలో జలమండలి కాంగార్ యూనియన్ గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు బహుమతిగా ఇవ్వాలని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె రామరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ భూమయ్య, కార్యదర్శి సురేష్ బాబు, ట్రెజరర్ సురేష్, నేతలు ఆర్ సీతయ్య, బిల్డర్ శ్రీనివాస్, జంగారెడ్డి, గణేష్ ,రఘు, నరేంద్ర, కుమార్, అర్జున్, శ్రీనివాస్, బాలరాజ్, బషయ్య, వెంకట్ సుబ్బయ్యా, జగన్మోహన్, ప్రసాద్, సుగుణాకర్ రెడ్డి, సంజీవ, మహమ్మద్ గౌస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసి వంశీకృష్ణను కలిసిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీ కృష్ణ ని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు తో పాటు జర్నలిస్టులు కలిసి సన్మానం చేశారు. జర్నలిస్టులు తెల్ల హరికృష్ణ , ఎర్ర యాకయ్య ,మాణిక్ రెడ్డి, మారుతి ,రామారావు లు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గంలో జిహెచ్ఎంసి సిబ్బంది అత్యుత్సాహం

## ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల తొలగింపు హాస్యాస్పదం

## జిహెచ్ఎంసి అధికారులు ఇంకా గత ప్రభుత్వ పోకడలోనే

## ఎల్బీనగర్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా రాత్రి 11 గంటలకు కట్టిన ఫ్లెక్సీలను తెల్లవారి సరికి జిహెచ్ఎంసి సిబ్బంది తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎల్బీనగర్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ప్రైవేటు సంస్థల వారు ఫ్లెక్సీలు పెట్టి నెలలు గడుస్తున్నా తొలగించని జిహెచ్ఎంసి అధికారులు కాంగ్రెస్ పార్టీలో ఉండి ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే రాత్రిరాత్రికే ఎందుకు తొలగించారని ఆయన అన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు తొలగించినట్లు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంకా గతంలో అధికారంలో ఉన్న బారాస ప్రభుత్వం లో ప్రతిపక్ష నాయకుల ఫ్లెక్సీలు తొలగించిన విధంగా వత్తాసు పలికినట్లుగా ఉందన్నారు. రోడ్లపై చెత్తాచెదారం ఉన్న తొలగించని అధికారులు కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు తొలగిస్తున్నారని అదే పనిని నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చెత్తను తొలగించకపోవడంతో పాటు కాలనీలో సక్రమంగా శుభ్రం చేయటం లేదని అనేకమార్లు కాలనీ వాసులు ఆరోపణలు వినిపిస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. సరూర్ నగర్ చెరువులో చెత్తాచెదారం పేరుకుపోయిన అధికారులకు కానీ పిస్తలేదా అని ప్రశ్నించారు. కాలనీలో అక్రమంగా భవనాలు నిర్మిస్తుంటే జిహెచ్ఎంసి అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని అన్నారు నామమాత్రంగా నోటీసులు ఇచ్చి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిహెచ్ఎంసి అధికారులు ఇంకా చాలా మంది బి ఆర్ ఎస్ కార్యకర్తలాగా పనిచేస్తున్నారు.

# శారదానగర్‌లో ఘనంగా ఛట్ పూజా కార్యక్రమం

## హాజరైన రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

## హింధూ ధర్మంలో ఛఠ్ పూజ ఎంతో పవిత్రమైన ది

## ఛట్ పూజతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఉత్తర్ భారతీ నాగరిక్ సంఘ్ చైర్మన్ ఎన్.కె సింగ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం శారదానగర్ కాలనీలో ఉత్తర్ భారతీ నాగరిక్ సంఘ్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్.కె. సింగ్ నివాసం వద్ద ఛఠ్ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. పెద్ద ఎత్తున కాలనీల వాసులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ జైపాల్‌రెడ్డి, జర్ణలిస్ట్ డాక్టర్ దేవ్ కుమార్, నందకిషోర్‌సింగ్, బిఆర్‌ఎస్ నాయకులు డి.శ్రావణ్‌కుమార్, అమర్‌జిత్‌సింగ్ తదితరులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఖర్నా ప్రసాదం తీసుకున్నారు. దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఛఠ్ పూజ కార్యక్రమం మన వనస్థలిపురంలో జరగడం సంతోషదాయకమని మల్‌రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్.కె. సింగ్ ఆధ్యాత్మిక చింతన హర్షణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎన్.కె. సింగ్ మాట్లాడుతూ ఛఠ్ పూజా కార్యక్రమం అనేది హింధూ దర్మంలో ఎంతో పవిత్రమైనదన్నారు. దీపావళి పర్వదినం అనంతరం ఆరవ రోజు తర్వాత ఈ పూజా కార్యక్రమం జరుగుతుందని, మొదటి రోజు నిష్టతో పూజా చేసిన అనంతరం వంట చేసుకుంటామని, రెండవ రోజు నెయ్యితో ఖర్నా ప్రసాదం చేసి చెట్టి మాత పూజా కార్యక్రమం, సూర్య భగవానుని పూజా కార్యక్రమం జరుగుతుందన్నారు. మూడవ రోజు సూర్యస్తమయం ముందు సూర్య భగవానునికి జలాది అర్పణం చేసి పూజిస్తామని తెలిపారు. ఈ పూజా కార్యక్రమం ద్వారా పెండ్లి కాని పిల్లలకు, సంతానం లేని వారికి, కుష్టు రోగులకు



మంచి జరుగుతుందని పూజా కార్యక్రమం ద్వారా అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు అందుతాయని ఎన్.కె సింగ్ వివరించారు. గతంలో బీహార్‌లోని ముంగిల్ జిల్లాలో మొదట ఆనాడు సీతాదేవి ఈ పూజ నిర్వహించారని, సూర్యపుత్రుడు కర్ణుడు కూడా పూజా కార్యక్రమం నిర్వహించాడని అందుకోసం భారత దేశ వ్యాప్తంగా హిందూ ధర్మంలో పవిత్రమైన పూజగా ఛఠ్ పూజను నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. గత 15 సంవత్సరాలుగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఈ ఛఠ్ పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎన్.కె సింగ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ జైపాల్‌రెడ్డి, జర్ణలిస్ట్ డాక్టర్ దేవ్ కుమార్, హయత్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు రవికుమార్, నంద కిషోర్, బిఆర్‌ఎస్ నాయకులు డి. శ్రావణ్‌కుమార్, అమర్‌జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడం

## - జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని అభివృద్ధి, సమస్యల పరిష్కారం, రోడ్డు విస్తరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి గురువారం జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ వివేకనంద మార్క్ సహారా రోడ్డు మార్గంలో, వివేకానంద నగర్ కాలనీలోని స్థానిక సమస్యలను పాదయాత్ర ద్వారా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ తో పాటు పరిశీలించి అభివృద్ధి, సమస్యలను వివరించారు. కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, వివేకానంద నగర్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు






హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో సహకార సంఘాల పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కామర్స్ విభాగం, సామాజిక శాస్త్రాలు, గ్రంథాలయ శాస్త్రం, తెలంగాణ సహకార విద్య శిక్షణ సంస్థ వారు తెలంగాణ సహకార ఉద్యమ ప్రస్థానంపై ప్రత్యేకంగా సహకార సంఘాలు, ముఖ్య అతిథిగా సహకార శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భూక్య వెంకన్న నాయక్ అతిథి ఉపన్యాసంలో భాగంగా సహకార సూత్రాలు, సహకార సంఘాల పనితీరు, ప్రభుత్వ మద్దతు గురించి, వాటి భవిష్యత్తుపై, ముఖ్యంగా సహకార సంఘాల ఏర్పాటు, రైతులు, మత్స్య, పాల సహకార ఉత్పత్తిదారులు, చేనేత సహకార సంఘాలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీహెచ్ ప్రసాద్ సహకార ఉద్యమ తీరుతెన్నులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి డాక్టర్ పి.రమాదేవి, డాక్టర్ ఎస్ సుబ్రమణ్యం, డాక్టర్ గీతా నాయక్, డాక్టర్ వి నాగరాజ్, డాక్టర్ ఈ యాదగిరి రెడ్డి, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ శారదా దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన కార్పోరేటర్ రాగుల

## వనస్థలిపురంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి వినతి




వనస్థలిపురం, మేజర్ న్యూస్ః వనస్థలి పురం డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యల పరిషా కరం కోసం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి గరువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లి హిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వనస్థలిపురంలో నెలకొన్న కొన్ని ప్రధాన సమస్యలను వివరిస్తు వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు అదేశాలు జారీ చేయాలని కోరుతు వినతి పత్రం సమర్పించారు. తన డివిజన్ పరిధిలోని ప్రధానంగా ఎల్బీనగర్ నియోజకజవర్గం ప్రజలతో పాటు వనస్థలిపురం డివిజన్ ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా హామీలకే పరిమితమైన ప్రధాన సమస్యగా మిగిలిన హుడా ఓపెన్ ఆడిటోరియంలో మినీ రవీంద్ర భారతిని నిర్మించాలని ముఖ్యమంత్రికి కార్పోరేటర్ ప్రత్యేకంగా విన్నవించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మినీ రవీంద్రభారతి నిర్మాణం పనులు పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజలకు అన్ని విధాల ఉపయోగపడుతుందని వివరించారు. వీటితో పాటు డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారుల నిర్మాణం, ప్రతి కాలనీకి భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడానికి ప్రత్యేక నిధులు కెటాయించాలని ముఖ్యమంత్రికి అందజేసిన వినతి పత్రంలో కార్పోరేటర్ రాగుల కోరారు. తాము తెలిపిన సమస్యల పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి అధికారులకు సమస్యల పరిష్కారం కోసం నిధులు కెటాయించి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ రాగుల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మహిళల అభ్యున్నతి కోసం పాటు పడిన పుల్లూరి వాసవి



సైఫాబాద్ / మేజర్ న్యూస్ :మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం స్వర్గీయ పుల్లూరి వాసవి చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు.భారత లోక్ దళ్ పార్టీ కార్యకర్తగా పని చేసిన ఆమె, అంచెలంచెలుగా రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు స్థాయికి ఎదిగిన వాసవి నిరంతరం మహిళల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం పాటు పడ్డారని వక్తలు చెప్పారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన స్వర్గీయ పుల్లూరి వాసవి ప్రథమ వర్ధంతి సభలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు, కార్యదర్శి పి.శ్రీనివాస్, కుమారుడు పుల్లూరి సంకీర్త్ తదితరులు కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు ఆమె పలు జిల్లాల్లో పర్యటించి, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పెద్ద ఎత్తున కృషి చేశారని, ఆమె మన మధ్య లేకపోవడం పార్టీకి, తమకు తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ముసాపేట్ ప్రాంతానికి చెందిన ఎం. నూకరాజు కుడి కాలుకు ఇన్ఫెక్షన్ వల్ల నీరు చేరడంతో చికిత్స కోసం కెపిహెచ్బి లోని ట్రీట్మెంట్ రేంజ్ హాస్పిటల్ లో చికిత్స చేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావును సంప్రదించగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరకాస్తు చేసుకున్నారు. దరఖాస్తును పరిశీలించిన అధికారులు రూ.18.500లు మంజూరై అయ్యాయి. అదేవిధంగా పి ఇందుకు రూ.24. 500 మంజురు కాగా చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, అస్లాం, అరుణ్, అశోక్ పాల్గొన్నారు.

# ప్రముఖ ఈవెంట్ మేనేజుమెంట్ సంస్థ నగర ప్రవేశం



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : భారదేశంలోని ప్రముఖ ఈవెంట్ మేనేజుమేంట్ సంస్థలలో ఒకటైన పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్ హైదరాబాద్ నగరానికి తమ కార్యకలాపాలను విస్తరించినది. ఈవెంట్ సేవలను ఎలాటి అంతరాయం లేకుండా అందించుటలో పేరు గాంచిన కంపెనీ పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్. ఇటీవల కాలంలో వివాహాల నిర్వహణ మరియు ఈవెంట్ పరిశ్రమలో పెరుగుతున్న ఆదరణతో హైదరాబాద్ లో పెరుగుతున్న ఈవెంట్ అవసరాలకు అనుగుణంగా తమ సేవలను అందించుటకు హైదరాబాద్ నగరానికి నేడు అధికారికంగా పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్ విస్తరించినది. ఈనాడు హైదరాబాద్ లో పెరుగుతున్న ఈవెంట్ మార్కెట్ పనితీరును గుర్తించి దానిని సద్వినియోగం చేసుకునే దిశగా ఒక వ్యూహాత్మకంగా పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్ హైదరాబాద్ నగరంలో అవిష్కరించటమైనది. పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్ అత్యాధునిక విధానాలతో హైదరాబాద్ సంస్కృతి సంప్రదాయాలను మిళితం చేస్తూ అంకితభావంతో పనిచేసే స్థానిక సిబ్బందితో ఈవెంట్స్ (కార్యక్రమాలను) అందమైన అనుభావలను అందించు లక్ష్యంగా పనిచేయనున్నది. హైదరాబాద్ సంపన్న ఖాతాదారులకు కొదవలేదు వారి వ్యక్తిత్వాలకు అనుగుణంగా సంప్రదాయతలను పాటిస్తూ మరియు సమకాలిన ప్రభావాలను ప్రతిబింబించు విధంగా వేడుకలను నిర్వహించనున్నారు. పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్ హైదరాబాద్ కార్యాలయం వివాహాలు, సామాజిక కార్యక్రమాలు, కార్పోరేట్ ఈవెంట్స్ మరియు ఈ తరహా ఎన్నో కార్యక్రమాలకు తమ సేవలను అందించనున్నది. దేశ వ్యాప్తంగా నున్న తమ ఖాతాదారులకు నైపుణ్యవంతమైన మరియు అంకితభావం నిండిన అద్వితీయమైన సేవలు అందించుట ద్వారా భారతదేశంలోని ప్రధాన నగరాలలో తమ ఉనికిని నెలకొల్పుతున్నాది. హైదరాబాద్ లో పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్ సంస్థ ఆవిష్కరణ ఒక కీలకమైన మలుపని నిర్వహకులు తెలిపారు. హైదరాబాద్ నగరంలో పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్ ఆవిష్కరణ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు జుజర్ లక్నోవాలా మరియు రచనా లక్నోవాలా మాట్లాడుతూ, హైదరాబాద్ నగరానికి తమ సేవలను తీసుకు రావటం చాల సంతోషంగా ఉంది అన్నారు. తమ సంస్థ హైదరాబాద్ లో జరిగే గొప్ప వివాహాలు మరియు భారీ ఎత్తున నిర్వహించు వేడుకలకు త్వరలోనే కేంద్ర బిందువుగా మారుతుంది అన్నారు. మేము మా ఖాతాదారులకు వినూత్న రీతిలో, చక్కని అవగాహనతో ఎలాటి ఇబ్బందులు లేకుండా ప్రతి వేడుక ఆనందమయంగా సాగెలాగా తమ ఆలోచనలు మరియు సేవలు ఉంటాయి అన్నారు. త్వరలోనే బెంగుళూరు మరియు చెన్నై వంటి ప్రధాన నగరాలకు తమ సేవలు విస్తరించనున్నట్లు చెప్పారు.

# 15 నుంచి నగరంలో హైదరాబాద్ కామిక్ కాన్ 2024

సోమాజిగూడ/మేజర్ న్యూస్: కామిక్ కాన్ ఇండియా, ఉపఖండంలో అతిపెద్ద పాప్ సంస్కృతి వేడుక, హైదరాబాద్ను మరోసారి అబ్బురపరిచేందుకు సిద్ధమవుతోంది! ఈ సంవత్సరం మొదటిసారిగా, యానిమే, గేమింగ్ మరియు పాప్ కల్చర్ ప్రేమికులకు అసాధారణమైన అనుభవాన్ని అందిస్తూ, హైదరాబాద్ కామిక్ కాన్ 2024 నవంబర్ 15, 16 మరియు 17వ తేదీలలో మూడు యాక్షన్-ప్యాక్డ్ రోజులలో విస్తరించబడుతుంది. అంతిమంగా గీకీ నగరానికి తిరిగి వచ్చేటటువంటి అంతిమ వేడుకలు గతంలో కంటే పెద్దవిగా మరియు మెరుగ్గా ఉంటాయి కాబట్టి, ఉత్సాహంతో నిండిన మరవురాని వారాంతం కోసం మిమ్మల్ని మీరు బ్రేస్ చేసుకోండి!మారుతి సుజుకి అరేనా హైదరాబాద్ కామిక్ కాన్ 2024ని అందజేస్తుంది, ఇది క్రంచైరోల్ ద్వారా అందించబడుతుంది, ఇక్కడ హాజరైన ప్రతి ఒక్కరూ రేడియంట్ బ్లాక్ కామిక్ యొక్క నంబర్ 1 సంచికను అందుకుంటారు, అలాగే యెన్ ప్రెస్ ద్వారా ప్రత్యేక సోలో లెవలింగ్ పోస్టర్ స్మారక కామిక్ కాన్ ఇండియా బ్యాగ్.ఉత్కంఠభరితమైన వారాంతం గురించి మాట్లాడుతూ, కామిక్ కాన్ ఇండియా వ్యవస్థాపకుడు జతిన్ వర్మ మాట్లాడుతూ, అతిపెద్ద పాప్-కల్చర్ సెలబ్రేషన్, కామిక్ కాన్ ఇండియాను తిరిగి హైదరాబాద్కు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము మరియు ఈ సంవత్సరం, మేము దానిని ఒక ద్వారా తీసుకుంటున్నాము. పండుగను మూడు రోజులకు పొడిగించడం ద్వారా అభిమానుల నుండి అధికమైన అభిరుచి ఈవెంట్ను




విస్తరించడానికి మాకు ఆజ్యం పోసింది, విస్తృత శ్రేణి కార్యకలాపాలతో మరింత ఉత్కంఠభరిత అనుభవాలను అందిస్తుంది. ప్రతి ఒక్కరూ ఈ సీజన్ను ఆస్వాదించడానికి, ఇది భారతీయ కామిక్స్, లీనమయ్యే అభిమానుల కార్యకలాపాలు, కాస్ప్లే, గేమింగ్, గీకీ షాపింగ్ మరియు మరిన్నింటిని ప్రదర్శించడం ద్వారా ఇప్పటి వరకు హైదరాబాద్లో మా అతిపెద్ద ఈవెంట్ అవుతుంది ఒక పురాణ వేడుకగా సెట్ చేయబడింది.కామిక్ కాన్ ఇండియా అమర్ చిత్ర కథ, రాజ్ కామిక్స్, క్రంచైరోల్ మరియు ప్రముఖ భారతీయ అంతర్జాతీయ సృష్టికర్తలతో అద్భుతమైన ప్యానెల్లు మరియు ప్రత్యేకమైన సెషన్లను కూడా ప్రదర్శిస్తుంది. హర్ష్ గుజ్రాల్, అజీమ్ బనత్వాల్లా, రవి గుప్తా మరియు హైదరాబాద్కు ఇష్టమైన సయ్యద్ బషర్ వంటి ప్రముఖ హాస్యనటుల ప్రత్యేక స్టాండ్-అప్ ప్రదర్శనల కోసం అభిమానులు ఎదురుచూడవచ్చు, ఆ తర్వాత డైసుకీ కాస్ప్లే బ్యాండ్, గీక్ ఫ్రూట్, హిప్ హాప్ కళాకారుడు కరణ్ కాంచన్ మరియు మరెన్నో ఎలక్ట్రిఫైయింగ్ ప్రదర్శనలు ఉంటాయి. ప్రధాన వేదికపై. హైదరాబాద్కు హాజరైన వ్యక్తులు మారుతి సుజుకి అరేనా, క్రంచైరోల్ మరియు పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా ద్వారా హైదరాబాద్లోని బిగ్గెస్ట్ కామిక్ బుక్ స్టోర్ మరియు ప్రత్యేకమైన యమహా ఎక్స్పీరియన్స్ జోన్తో ఆకర్షణీయమైన అనుభవాలను చూసే అవకాశాన్ని కూడా పొందుతారు. నోడ్విన్ గేమింగ్ సహ-వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ అక్షత్ రాథీ మాట్లాడుతూ, డ్రీమ్హాక్ మరియు హైదరాబాద్ కామిక్ కాన్లను కలిసి గేమింగ్ మరియు పాప్ కల్చర్ యొక్క అంతిమ కలయికను సూచిస్తుంది-ఇది 'ఉత్తమమైన రెండు ప్రపంచాలు'. ౹ా గేమింగ్ యొక్క విజన్కి నిజం నేటి యువతలో మైండ్షేర్ యొక్క ముఖ్యమైన సమయ భాగస్వామ్యం, శక్తివంతమైన ఇంటిగ్రేషన్ ప్రేక్షకులను శక్తివంతమైన, చైతన్యవంతమైన వినోదంలో ముంచడం లక్ష్యంగా పెట్టుకుంది టచ్ పాయింట్లు. లీనమయ్యే యాక్టివేషన్లతో నిండిన పురాణ వారాంతం కోసం మేము ఎదురు చూస్తున్నాము, ఉత్కంఠభరితమైన పోటీలు మరియు నాన్స్టాప్ ఫ్యాండమ్ ఉత్సాహం దీనిని అసమానమైనదిగా చేస్తుంది

# హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బషీర్బాగ్ చౌరస్తాలో ట్రాఫిక్ అధికారులు హెల్మెట్ పై వాహనదారులకు అవగాహన కల్పించారు. దీనికోసం వినూత్నంగా అధికారులు రోస్ ఫ్లవర్స్, శాలువాతో సత్కరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని డిసిపి అశోక్ కుమార్, అడిషనల్ డీసీపీ మహమ్మద్ మజీద్ పర్యవేక్షణలో నారాయణగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం సత్యనారాయణ చేపట్టారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు వాహనదారులను హెల్మెట్ ధరించి నడపాలని కోరారు. అతివేగంతో ప్రాణాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు, కానిస్టేబుల్స్ ,ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఉత్కర్ష ఎస్ఎఫ్బీ సస్టైనబిలిటీ రిపోర్ట్ విడుదల

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి తన తొలి సస్టైనబిలిటీ రిపోర్ట్ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. పర్యావరణ, సామాజిక పాలన సూత్రాలను దాని ప్రధాన కార్యకలాపాలలో ఏకీకృతం చేసే దిశగా బ్యాంక్ యొక్క ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందనీ బ్యాంకు డైరెక్టర్ గోవింద్ సింగ్ చెప్పారు. యూ సస్టైన్ పేరుతో రూపొందించబడిన ఈ సమగ్ర నివేదిక, స్థిరమైన అభివృద్ధి మరియు బాధ్యతాయుతమైన బ్యాంకింగ్ను ప్రోత్సహించడంలో బ్యాంక్ యొక్క వ్యూహాత్మక కార్యక్రమాలు మరియు విజయాలను హైలైట్ చేస్తుందన్నారు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్లో, స్థిరమైన బ్యాంకింగ్ అనేది ఒక బాధ్యత మాత్రమే కాకుండా మా వాటాదారులకు దీర్ఘకాలిక విలువను సృష్టించే మార్గం అని మేము నమ్ముతున్నామన్నారు. ఈ నివేదిక మన కాలంలోని పర్యావరణ మరియు సామాజిక సవాళ్లను పరిష్కరిస్తూ ఒక స్థితిస్థాపకంగా మరియు సమ్మిళిత ఆర్థిక పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.పూర్తి సుస్థిరత నివేదిక ఇప్పుడు బ్యాంక్ అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉందనీ, వాటాదారులు ప్రజలు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ ఉత్కర్ష డాట్ బ్యాంక్ ను సందర్శించాల్సిందిగా కోరారు.

# విజేతల పేర్లు ప్రకటించిన సారస్వత పరిషత్తు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సారస్వత పరిషత్తు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన శ్రీమతి కోడూరి శాంతమ్మ స్మారక కథ, వచన కవిత, పద్య కవిత, చిత్రలేఖనం పోటీలలో విజేతల పేర్లను ప్రకటించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 80 పాఠశాలల నుంచి 750 మంది విద్యార్థినీ విద్యార్థులు తమ రచనలను పంపగా పరిషత్తు న్యాయ నిర్ణేతల చేత పరిశీలింప చేసింది. మొత్తం మీద 59 మంది విద్యార్థులకు 500 రూపాయలు చొప్పున నగదు బహుమతిని అందచేస్తామని, మరో 76 మందికి రెండవ శ్రేణిలో ప్రత్యేక ప్రశంస కింద జ్ఞాపిక తో సత్కరిస్తామని పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే బాలల సాంస్కృతికోత్సవం రోజున కూడా అప్పటికప్పుడు పాటలు, వక్తృత్వం,పుస్తక సమీక్షా రచన, ఏకపాత్రాభినయం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయనున్నామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఉపయుక్తమయ్యే మరికొన్ని అంశాల్లో సదస్సులు కూడా ఆరోజు జరుగుతాయని అన్నారు. బహుమతులు రాని వారికి కూడా ఈ పోటీల్లో పాల్గొన్నట్టు ధృవీకరణ పత్రాలు అందజేస్తామన్నారు.

# గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ 2024-25 దక్కించుకున్న గ్లెనీగల్స్ హాస్పిటల్స్, ఇండియా




హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్లెనీగల్స్ హాస్పిటల్స్ (గ్లెనీగల్స్ హెల్త్కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) ఇండియా, భారతదేశంలో పని చేయడానికి గ్రేట్ ప్లేస్ఎ సర్టిఫైడ్ (09, 24,నుంచి 09,25 వరకు) అని గుర్తింపు దక్కించుకుంది! ఈ సర్టిఫికేషన్ మా ఉద్యోగులకు సానుకూల సాధికారతతో కూడిన పని వాతావరణాన్ని సృష్టించామనే నిబద్ధతకు నిదర్శనం. గ్రేట్ ప్లేస్ టు వర్క్ అనేది వర్క్ప్లేస్ కల్చర్కు గ్లోబల్ అథారిటీ. ఇది 1992 నుంచి ప్రపంచవ్యాప్తంగా 100 మిలియన్ల కన్నా ఎక్కువ మంది ఉద్యోగులతో ముఖాముఖి అయి వారి అభిప్రాయాలను సేకరించారు. ఉద్యోగుల సర్వే ప్లాట్ఫారమ్ నాయకులకు అభిప్రాయం, రియల్-టైమ్ రిపోర్టింగ్ వ్యూహాత్మక వ్యక్తుల నిర్ణయాలు తీసుకునేందుకు అవసరమైన ఇన్సైట్లతో సాధికారతను ఇస్తుంది.గ్లెనీగల్స్ హెల్త్కేర్ఇండియా సీఈఓ అనురాగ్ యాదవ్ ఈ ధృవీకరణ గురించి తన హర్షాన్ని వ్యక్తం చేస్తూ, పని చేసేందుకు గొప్ప ప్రదేశంగా గుర్తించబడినందుకు మేము సంతోషిస్తు న్నాము. విశ్వాసం,గౌరవం ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించడంలో మా నిరంతర నిబద్ధతను ఈ సర్టిఫికేషన్ ప్రతిబింబిస్తుంది. మా ఉద్యోగులు మా సంస్థ హృదయం,అసాధారణ మైన ఆరోగ్య సంరక్షణను అందించడం లో వారి అంకితభావమే గ్లెనీగల్స్ను పని చేయడానికి గొప్ప ప్రదేశంగా చేస్తుంది. మేము వారిపై పెట్టుబడులు పెట్టడాన్ని కొనసాగిస్తాము.వారు అభివృద్ధి చెందేందుకు అభివృద్ధి చెందగల వాతావరణాన్ని సృష్టిస్తామని తెలిపారు. మార్గదర్శక మల్టీ-స్పెషాలిటీ హెల్త్కేర్ ప్రొవైడర్. ముంబయి చెన్నై, బెంగళూరు హైదరాబాద్లలో ఆరు అత్యాధునిక ఆసుపత్రులను నిర్వహిస్తోంది.1500 పడకలు ప్రపంచ ప్రఖ్యాత నిపుణుల బృందంతో, గ్లెనీగల్స్ భారతదేశంలో వైద్య ఆవిష్కరణలో ముందంజలో ఉంది. గుండె,ఊపిరితిత్తులు, కాలేయం మూత్రపిండాల మార్పిడితో సహా సంక్లిష్ట అవయ వ మార్పిడిలో ఆసుపత్రి సమూహం ప్రపంచ ప్రమాణాలతో పోల్చదగిన మనుగడ రేటుతో అద్భుతమైన విజయాన్ని సాధించింది.ఐహెచ్హెచ్ హెల్త్కేర్ నెట్వర్క్లో భాగంగా,సంక్లిష్టమైనక్లిష్టమైన పరిస్థితులతో బాధపడుతున్న రోగులకు ఆశను అందిస్తూ, మెడికల్ ఎక్సలెన్స్ సరిహద్దులను నిరంతరం నెట్టడానికి గ్లెనీగల్స్ ప్రపంచ నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటుంది.



## న్యూ పద్మనగర్ కాలనీలో సీసీ రోడ్ పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపపేట్ డివిజన్ పరిధిలోనీ యాదగిరి నగర్ ,న్యూ పద్మనగర్ కాలనీలలోఇంటర్నల్ సిసి రోడ్ సుమారు 55 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే సిసి రోడ్డు పనులను జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి పర్యవేక్షించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డిఈ సందర్భంగా వంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...చంపాపేట్ డివిజన్లో దశలవారిగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా వాల్ టు వాల్ సీసీ రోడ్ నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్ అధికారులను కోరారు. కార్పొరేటర్ ప్రత్యేక చొరవ తో చంపాపేట్ డివిజన్ యాదగిరి నగర్ కాలనీ న్యూ పద్మనగర్ కాలనీకి నిధులు వస్తున్నందుకు కాలనీ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మనగర్ కాలనీ అధ్యక్షులు జయవర్ధన్ రెడ్డి, ముత్యాల వీరారెడ్డి, న్యూ పద్మనగర్ కాలనీవాసులు శ్రీనివాస్ రావు, శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆంజనేయులు, బిజెపి సీనియర్ నాయకులు శ్రీకాంత్ సుమిత్ సింగ్ వేణు గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మొట్టమొదటి జీరో కమీషన్ ఫుడ్ డెలివరీ యాప్ ప్రారంభం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశపు మొట్టమొదటి జీరో కమీషన్ ఫుడ్ డెలివరీ యాప్ అయిన వాయూ ఇప్పుడు హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌లలో ప్రత్యక్షంగా యాక్టివ్ చేయబడుతోంది, ఇది ఫుడ్ డెలివరీ కోసం జీరో కమీషన్ మోడల్‌కు మద్దతును చూపుతున్న రెస్టారెంట్ యజమానులు, ప్రముఖులతో గ్రాండ్ లాంచ్ ఈవెంట్‌ను ప్రారంభించింది. వాయూ మరియు ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓయన్‌డిసి) చొరవతో హైదరాబాద్ లో ఇది 3000ం రెస్టారెంట్‌లతో చురుకుగా నిర్వహించడంతోపాటు, రెస్టారెంట్‌ల కోస ఆర్డర్‌ను ఉత్పత్తి చేయడానికి మరియు అదనపు ఛార్జీలు లేకుండా వినియోగదారులకు సేవలను అందించడానికి ప్రోత్సాహాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. రిషి గుప్తా, లీడ్– ఓయన్‌డిసి ఫుడ్ , బెవరేజ్ కేటగిరీ, రోహిత్ షా, హెడ్, ఓయన్‌డిసి వర్టికల్, పేటియం, మరియు భారతదేశపు అతిపెద్ద ఏకీకృత లాజిస్టిక్ భాగస్వామి అయిన పిడ్జ్ సహ వ్యవస్థాపకుడు రుషీల్ మోహన్ వంటి సంబంధిత వాటాదారులందరికీ ప్రాతినిధ్యం వహించే పలువురు ప్రముఖులు ఈ ఈవెంట్‌కు హాజరయ్యారు. హైదరాబాద్ హోటల్స్ ఓనర్స్ కన్ఫెక్షనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అశోక్ రెడ్డి వారి స్వాగతం పలికారు తెలంగాణా స్టేట్ హోటల్స్ అసోసియేషన్ నగర విభాగం గౌరవ అధ్యఖులు, వాయూ యాప్ తో ఉన్న తమ అసోసియేషన్ గూర్చి వివరించారు. దీని తర్వాత వాయూ యాప్ వ్యవస్థాపకులు మందర్ లాండే మరియు అనిరుధ కోట్‌గిరే సంయుక్త ప్రసంగంలో యాప్‌ను వివరిస్తూ, రెస్టారెంట్ యజమానులు మరియు వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఇది ఎలా నిర్మించబడింది అన్న విషయాలను తెలియచేసారు. దీని తర్వాత రిషి గుప్తా, రోహిత్ షా మరియు రుషీల్ మోహన్ వాయూతో అనుబంధంలో వారి సంబంధిత సంస్థల పాత్రలను వివరిస్తూ సంక్షిప్త గమనికలు అందించారు. ఎస్ వెంకట్ రెడ్డి, అధ్యక్షులు సిహెచ్. వేణు గోపాల్, కార్యదర్శి, యన్ కే రామమూర్తి, కోశాధికారి, తెలంగాణా స్టేట్ హోటల్స్ అసోసియేషన్ తదిదరులు పాల్గొనడం ద్వారా రాష్ట్రంలోని వాయూ యాప్‌కు వారి సహాయ సహకారాలు తెలియచేస్తున్నాయి.

## దేశంలో బిజెపి నాయకత్వాన్ని బలపరచాలి : మాధవరం కాంతారావు

### కూకట్‌పల్లిలో జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు..



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు ఎంతో కృషి చేస్తుందని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు అన్నారు. గురువారం అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వివేక్ నగర్ బస్తీ నందు నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంతారావు హాజరై సభ్యత్వ నమోదు తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సవంలా జరుగుతుందని తెలిపారు. భాజపా అభిమానులు, మద్దతుదారులతో పాటు సామాన్యులు సైతం పార్టీ మెంబర్షిప్ తీసుకోవడం రెట్టింపు ఉత్సాహాన్ని పార్టీ శ్రేణుల్లో నింపుతుందని అన్నారు. కాగా అసెంబ్లీ స్థాయిలో ఇప్పటికే యాభై వేలు పై చిలుకు సభ్యత్వాలను పూర్తి చేసామని అన్నారు. అదేవిధంగా నిర్ణీత సమయానికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. 88 00 00 2024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా వచ్చే లింక్ లో వివరాలు జతపరచి బీజేపీ సభ్యత్వం సులువుగా పొందవచ్చని తెలిపారు. ఒకవేళ స్మార్ట్ ఫోన్ లేకుంటే, స్థానిక బీజేపీ కార్యకర్త అందించే పేపర్ ఫాంలో సమాచారాన్ని నింపి పార్టీ సభ్యులుగా పొందే సదుపాయం ఉందని తెలిపారు. మోది వికసిత్ భారత్ లక్ష్యానికి మద్దతుగా ప్రతిఒక్కరూ భాజపా సభ్యులుగా చేరాలని కోరారు. దేశంలో బిజెపి నాయకత్వాన్ని బలపరచాలని ఈ సందర్భంగా కాంతారావు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి శ్రేణులు భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రాము, గోపి, అనీల్, సంతోష్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, చందు, సాయి, లహరి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని భద్రత, నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత : వై. నాగి రెడ్డి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఫార్మా ఇండస్ట్రీ కోసం ఫైర్, ఎలక్ట్రికల్, సెక్యూరిటీ అండ్ ఆటోమేషన్ (ఫెసా) పై రెండు రోజుల జాతీయ సెమినార్, ఈ అంశంపై భారతదేశంలోనే అతిపెద్ద సెమినార్ గురువారం ఉదయం నగరంలోని హెచ్ఐసిసిలో ప్రారంభమైంది.

సెమినార్‌ను గౌరవ అతిథి శ్రీ వై. నాగి రెడ్డి, IPS, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ మరియు ముఖ్య అతిది జయేష్ రంజన్, IAS, Spl తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. తెలంగాణ ప్రభుత్వంలోని ఫ్యాక్టరీస్ డైరెక్టర్ శ్రీ బి. రాజ గోపాలరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు దీనిని ఫైర్ %డ% సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (FSAI) నిర్వహించింది.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ఫార్మాలో పారిశ్రామిక భద్రతలో అగ్నిప్రమాదాలు ముఖ్యమన్నారు. గత పదేళ్లలో ఫార్మా పరిశ్రమల్లో 97 భారీ అగ్నిప్రమాదాలు జరగ్గా రూ.93 కోట్ల ఆస్తి నష్టం వాటిల్లింది. నిన్నగాక మొన్న జరిగిన మరో ఘటనలో రూ.30 కోట్ల విలువైన సొత్తు దగ్ధమైందని తెలిపారు.

వివిధ రకాల వాయువులు మరియు రసాయనాల కారణంగా ఔషధ పరిశ్రమలో అగ్నిని నిర్వహించడం కష్టం. తెలంగాణ అగ్నిమాపక సేవా చట్టం 1999. ఈ చట్టంలోని సెక్షన్ 13 ప్రకారం భవనాలు మరియు ప్రమాదకర పరిశ్రమలు తప్పనిసరిగా అగ్నిమాపక శాఖ నుండి %చీూజ% (నో అబ్జెక్షన్ సర్టిఫికేట్) పొందవలసి ఉంటుంది. మరొక సెక్షన్, 19 ప్రకారం, స్థాపనలో అగ్నిమాపక వ్యవస్థకు యజమాని లేదా నివాసి బాధ్యత వహిస్తారు.

నేషనల్ బిల్డింగ్ కోడ్ 2016 గురించి ఆయన మాట్లాడారు.ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు ఇతర పరిశ్రమలతో పోలిస్తే అదనపు ప్రమాదాలను కలిగిస్తాయి, ముఖ్యంగా ద్రావకాల వినియోగం మరియు బదిలీ వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. . ఈ పరిశ్రమలోని ప్రమాదాలలో ద్రావకాలు లేదా ధూళిలో మంటలు లేదా పేలుళ్లు ఉంటాయి. క్లీన్‌రూమ్‌లు వంటి అనేక ప్రాంతాలుబీ ప్రయోగశాలలుబీ గిడ్డంగులుబీ యుటిలిటీ/మెకానికల్ సర్వీస్ గదులుబీ కెమికల్ రూమ్‌లు, ఉత్పత్తి ప్రాంతాలపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.రెగ్యులర్ ఫైర్ సేఫ్టీ ఆడిట్ తప్పనిసరి అని ఆయన 300 పైగా సభికులనుదేశించి తెలిపారు. ఇది కంపెనీ ప్రయోజనాల దృష్ట్యా స్వచ్ఛందంగా ఉండాలి, అని ఆయన చెప్పారు.రిమోట్ మానిటరింగ్, మెయింటెనెన్స్ మరియు విజిలెన్స్ కోసం మీరు తప్పనిసరిగా సాంకేతికతను ఉపయోగించాలి, అని ఆయన చెప్పారు.అగ్ని భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీ నాగి రెడ్డి తెలిపారు.అనంతరం నాగిరెడ్డి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ పరిశ్రమను ఏ రకమైన ప్రమాదాలైనా ఇబ్బంది పెట్టవచ్చునన్నారు. చాలా ఫార్మా కంపెనీలు %జుూ+% మార్గదర్శకాలను పాటించనందుకు అనేక యూరోపియన్ రెగ్యులేటర్‌ల వాచ్‌లిస్ట్‌లో ఉన్నాయి, వాటిని పాటించకుంటే భారత్ నుంచి ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం మానేస్తారు. అలా జరిగితే మీరు మీ వ్యాపార అవకాశాలను పాడు చేసుకుంటారు అన్నారు.

ఫార్మా కంపెనీలతో నా పరస్పర చర్యలలో, వారు ప్రతిభ కొరతను ఎదుర్కొంటున్నారని నేను గమనించాను. FSAI వంటి సంస్థలు సమర్థవంతమైన అగ్ని భద్రత కోసం ఫార్మా పరిశ్రమ యొక్క అటువంటి ఆందోళనలను పరిష్కరించగలవుభాగస్వామ్య నమూనాలో నిర్వహించబడే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీతో అనుబంధం పొందాలని ఎఫ్ఎస్ఏఐని రంజన్ కోరారు. సాంప్రదాయిక పద్ధతుల ద్వారా కాకుండా, అభ్యాసం ద్వారా ఇక్కడ నేర్చుకునే విధానం ఉంటుంది అన్నారు . FSAI కొన్ని సంబంధిత, ఉపయోగకరమైన మరియు అనుకూలీకరించిన కోర్సులను రూపొందించగలదని ఆయన చెప్పారు.గత తెలంగాణ ప్రభుత్వం 20,000 ఎకరాల స్థలంలో ఫార్మా సిటీని ప్రకటించింది, అయితే కొత్త ప్రభుత్వం పది క్లస్టర్లలో ఫార్మా గ్రామాలను వికేంద్రీకరించి ఏర్పాటు చేయాలని కోరుతోంది. ఇక్కడ కూడా %ఖీూా×% డిఫాల్ట్ డిజైన్‌ను సూచించడం ద్వారా సాధ్యమైనంత ఉత్తమమైన అగ్ని భద్రతతో మాకు సహాయపడవచ్చు అన్నారు.

## మ్యూనిటీ వెల్‌నెస్ 'ఫ్రీడం పార్క్'ని ప్రారంభించిన జీఈఎఫ్ ఇండియా




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఫ్రీడమ్ హెల్తీ వంట నూనెల తయారీదారులు, జెమిని ఎడిబుల్ %డ% ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (జీఈఎఫ్ ఇండియా) తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా 'ఫ్రీడం పార్క్' ని ప్రారంభించింది. కూకట్‌పల్లి మరియు చుట్టుపక్కల ప్రాంతాలలోని ప్రజలకు విశ్రాంతి తీసుకోవడానికి, వ్యాయామం చేయడానికి, ఆడుకోవడానికి మరియు బంధాలను పెంచుకోవటానికి ప్రత్యేకంగా రూపొందించిన హరిత ప్రాంగణం ఇది. ఈ పార్క్‌ను అక్షయ్ చౌదరి, జీఈఎఫ్ ఇండియా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ మరియు జీఈఎఫ్ ఇండియా సేల్స్ , మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ . చంద్ర శేఖర రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసి) నుండి ప్రతినిధులు మరియు స్థానిక నివాసితుల హాజరయ్యారు. జీఈఎఫ్ ఇండియా ఈ ఫ్రీడం పార్క్‌ను రూ. 2.76 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసింది. ఇది జాగింగ్/వాకింగ్ ట్రాక్, ఒక యాంఫీథియేటర్, కమ్యూనిటీ సమావేశాల కోసం కవర్ జోన్, ప్రకాశవంతమైన మరియు రంగురంగుల స్వింగ్‌లతో కూడిన ప్రత్యేక పిల్లల ఆట స్థలం, బహిరంగ వ్యాయామశాల కోసం పరికరాలు, యోగా జోన్, బెంచీలు, వాష్‌రూమ్ మరియు పార్కులో ఆకర్షణీయమైన ల్యాండ్‌స్కేపింగ్ కలిగి వుంది. ఇది కాంక్రీట్ జంగిల్ మధ్య స్వాగతించే ఏకాంత ప్రదేశంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం తాము నివసించే మరియు పని చేసే కమ్యూనిటీల నడుమ ఆరోగ్యకరమైన మరియు చురుకైన జీవనశైలిని ప్రోత్సహించాలనే జీఈఎఫ్ ఇండియా యొక్క అంకితభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. విస్తారమైన సౌకర్యాలతో, వినోదం, ఆరోగ్యం మరియు సామాజిక అనుసంధానిత కోసం ప్రతిష్టాత్మకమైన వనరుగా ఈ పార్క్ మారింది, నిర్మలమైన ఆకుపచ్చ వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడానికి మరియు ప్రకృతితో మమేకం కావడానికి నివాసితులను ఆహ్వానిస్తుంది. అక్షయ్ చౌదరి, జీఈఎఫ్ ఇండియా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, "బాహ్య కార్యకలాపాలు, కుటుంబ సమావేశాలు మరియు ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించే సురక్షితమైన మరియు స్వాగతించే వాతావరణాన్ని సృష్టించడం మా లక్ష్యం.

# ప్రజలు అధికారులకు సహకరించాలి

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సమగ్ర కుటుంబ సర్వే నిమిత్తం ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్న సంబంధిత అధికారులకు ప్రజలు తమ పూర్తి వివరాలను తెలియజేస్తూ సహకరించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ఎన్యూమరేటర్లు గోడకు స్టిక్కర్ ను అతికించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేయాలని ఉద్దేశంతో నవంబర్ తేదీలోపు కులగణనను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందన్నారు. ఈ సర్వే చేయడానికి ఇంటికి వచ్చిన అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉండి ప్రతి కుటుంబం వద్ద సర్వే వివరాలను వివరించే విధంగా అధికారులకు సహకరించాలన్నారు.

# పేదలకు అండగా కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ పథకాలు

## మాగంటి గోపీనాథ్



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ , షాదీముభారక్ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్నాయని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మీ , షాదీముభారక్ అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్కు చెందిన 32 కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను గురువారం మాగంటి గోపీనాథ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఎన్నికల సమయంలో తులం భంగారం ఇస్తారన్న హామీ ఏమైందని మహిళలు ప్రశ్నించడంతో ఆ విషయం మీవద్దకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను అడగాలని స్థానిక బీఆర్ఎస్ నాయకులు వారికి సూచించారు. మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎమ్మేల్యే గా నియోజకవర్గం ప్రజలు ఎదుర్కుంటున్న కష్టాలు అలాగే బస్తీలు, కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తు ఉంటానని అక్కడ ఉన్న వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మండల్ డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి, ఆర్ఐ నాగమణి, సిబ్బంది దేవ, సంతోష్ , అమీర్‌పేట మండల్ రెవెన్యూ శాఖ అధికారులు కుమార స్వామి, కిరణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , నేతలు జావిద్, శ్రీకాంత్, సయ్యద్ రసూల్, బాలకృష్ణ , రాంచందర్, విజయ్, శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధి, సమస్యల పరిష్కారమే ధ్యేయం

## బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధి, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని అందులో భాగంగానే ప్రతి నిత్యం ప్రజల మధ్యలో ఉంటు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీలో రోడ్డు నిర్మాణం కోసం 78 లక్షల రూపాయల నిదులు మంజూరు చేయించినందుకు కాలనీ వాసుల కోరిక మేరకు గురువారం ఆయన కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పోరేటర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న మరికొన్ని సమస్యలను అతి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు పంపన వెంకటేశ్వర్‌రావు, శరత్‌కుమార్, జైపాల్‌రెడ్డి, సుధీర్, కామేష్, మధు, రమేష్, వేణు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా : కార్పోరేటర్ బొంతు శ్రీదేవి

కాప్రా,మేజర్ న్యూస్.సోనియా గాంధీ నగర్ కాలనీ-2 లోని నెలకోన్న సమస్యలను పరిష్కారించాలని కోరుతూ గురువారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కార్పోరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు కాలనీలో సిసి రోడ్లు,ఐమాక్స్ లైట్లు,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన కార్పోరేటర్ దశల వారీగా కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు దాసరి కనకయ్య ముదిరాజ్,ప్రదాన కార్యదర్శి శివకుమార్,కోశాదికారి బాలకృాఎష్ణ,ఉపాధ్యక్షులు నరేష్,బాల్ రాజు,మాజీ కాలనీ అధ్యక్షులు తాటికంటి సంపత్,నాయకులు ఉపేందర్ లు పాల్గోన్నారు.



# నల్లగండ్లలో ఘనంగా ఛట్ పూజలు

## హాజరైన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఉత్తర భారతీయ రాష్ట్రాలకు చెందిన ప్రజలు గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల చెరువు వద్ద చట్ పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పవిత్రంగా కొలిచే గొప్ప పండుగ ఛట్ పూజ అని , బీహార్, జార్ఖండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్, గుజరాత్, గయ, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీకమాసంలో జరువుకునే పూజ ఛట్ పూజ అని తెలిపారు. భూమ్మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృాఎతజ్ఞతలు చెప్పుకుంటూ, ఆయురారోగ్య, ఆనందాలను ప్రసాదించమని ప్రార్ధిస్తారు. సూర్యుని ఆరాధించడంవల్ల కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమౌతాయని నమ్ముతారు. పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువసేపు నిలబడి సూర్యభగవానుని ఆరాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, మంత్రి ప్రగఢ సత్యనారాయణ,విష్ణు వర్ధన్ రెడ్డి, రాజేందర్, లక్ష్మణ్, సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, పింటు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# చర్లపల్లి చెరువు వద్ద ఘనంగా ఛత్ పూజ



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి చెరువు వద్ద ఉత్తర భారతీయులు గురువారం నిర్వహించిన ఛత్ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పోరేటర్ బొంతు శ్రీదేవి పాల్గోన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి తరలి వచ్చి చర్లపల్లి పారిశ్రామిక వాడలో ఉపాధి పోందుతూ ఇక్కడే నివసిస్తూ ఉత్తర భారతీయులు సూర్య భగవంతుని దీక్ష చేస్తూ ఛత్ పూజ నిర్వహించటం సంతోషకరమన్నారు. ఈ పూజ కార్యక్రమంలో మేడ్చల్ ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి,నాయకులు బొడిగె ప్రభుగౌడ్,మహిళ నాయకురాలు సత్తమ్మలతో పాటు మార్వాడి మహిళలు పాల్గోన్నారు.

# ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యం



బాలానగర్ మేజర్ న్యూస్ : భర్తతో గొడవపడి పిల్లలను తీసుకుని ముగ్గురు పిల్లలతో తల్లి అదృాశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన చింతల్ పరిధిలోని నాగపురి రాజు పద్మానగర్ ఫేజ్లో నివాసముంటూ వాచ్ మెన్ గా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య లావణ్య(26)తో పాటు ఇద్దరు కుమారులు శ్రీవర్ధన్ (7), భువన్ కుమార్ (3), కూతురు అభినందన (5) ఉన్నారు. కాగా ఈనెల 2న పిల్లల చదువు విషయంలో రాజు, లావణ్య దంపతులు గొడవపడ్డారు. మరుసటి రోజు లావణ్య తన ముగ్గురు పిల్లలను తీసుకుని బయటకు వెళ్లి తిరిగి రాలేదు. రాజు భార్య, పిల్లల ఆచూకీ కోసం తెలిసిన వారిని, బంధువులను, స్నేహితులను విచారించినా వారి ఆచూకీ లభించలేదు. ఈ విషయమై రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

# అంగన్‌వాడి సేవలు అందరికి అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంగన్‌వాడి సేవలు అందరికి అందేలా తగిన చర్యలు తీసుకోసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఐ.సి.డి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమగ్ర శిశు అభివృద్ధి సేవా-ఐ.సి.డి.ఎస్. సేవలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంకోసం ఒక నిర్ణీత రోజును కేటాయించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అంగన్‌వాడి కేంద్రాలకు సొంత భవనాల్లో,కమ్యూనిటీహాల్లో నిర్వహిస్తున్న వాటిలో తాగునీటి,మరుగుదొడ్లు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వసతులు లేని వాటికి సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని ఆయన ఆదేశించారు. అంగన్‌వాడిలను అబ్రిడేషన త్వరగా పూర్తి చేయాలని,స్పెషల్ గ్రోత్ మానిటరింగ్‌ను నిర్వహించిన డేటా శాతాన్ని సమర్పించాలని ఆయన అన్నారు. సి.డి.పి.ఓ.లు,సూపర్‌వైజర్లు ప్రతి నెల నిర్దష్టమైన తనిఖీలు చేపట్టాలని,పిల్ల బరువు,తీవ్ర లోప పోషణ, సరిగ్గా బరువులేని పిల్లల సంఖ్యను ఇవ్వవల్సిందిగా ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావుతోపాటు సి.డి.పి.ఓ.లు,సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గేమింగ్ ఆడుతున్న రెండు ఇళ్ళపై వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇంట్లో అక్రమంగా గేమింగ్ ఆడుతున్న ఇంటిపై వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి,13మందిని అదుపులోకి తీసుకుని,వారివద్దనుంచి రూ.1,33,990 నగదును స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....ఫిల్మ్‌నగర్,జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ల పరిధిలోగల రెండు ఇళ్ళల్లో అక్రమంగా గేమింగ్ ఆడుతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందం,అర్ధ రాత్రి ఇళ్ళపై దాడులు నిర్వహించి,ఇద్దరు నిర్వాహకులతోపాటు మొత్తం 13 మందిని అదుపులోకి తీసుకుని,వారివద్దనుంచి రూ.1,33,990 నగదును స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం వారందరిని ఫిల్మ్‌నగర్,జూబ్లీహిల్స్ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. గేమింగ్ నిర్వహిస్తున్న ఆర్గనైజర్లలో మధురానగర్ ప్రాంతానికి చెందిన వెన్నపూజల మల్లారెడ్డి (35),యూసుఫ్‌గూడకు చెందిన మహ్మద్ నయాముద్దీన్ (63)లుకల్సి తమ ఇళ్ళల్లో అక్రమంగా గేమింగ్‌ను నిర్వహిస్తుండగా,వారి ఇళ్ళమీద దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడి కేసులో వెస్ట్‌జోన్ ఇన్‌స్పెక్టర్ ఈ. జంగయ్య,ఎస్.ఐ.లు జి. నవీన్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మోడిఫైకి ఎస్ఎంబీసి ఆసియా రైజింగ్ ఫండ్ నుంచి 15 మిలియన్ ఫండింగ్

హైదరాబాద్, : బీ2బీ బై నౌ, పే లేటర్ () పరిష్కారాల్లో అగ్రగామి అయిన మోడిఫై, 15 మిలియన్ ఫండింగ్ రౌండ్ విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఈ రౌండ్ను జపాన్లోని ప్రముఖ బ్యాంకు సుమిటోమో మిట్సూఈ బ్యాంకింగ్ కార్పొరేషన్ () నేతృాఎత్వం వహించగా, మాఎర్స్క్, ఇంటేసా సంపాలో, హెలియాడ్ వంటి ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్టర్లు పాల్గొన్నారు. తో మోడిఫై అవగాహన ఒప్పందం () కుదుర్చుకొని, ఎగుమతిదారుల కోసం డిజిటల్ పరిష్కారాలను ముందుకు తీసుకురావడమే కాకుండా, పలు సంయుక్త కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఈ ప్రకటన సింగపూర్ ఫిన్టెక్ ఫెస్టివల్ ్సందర్ ర్ ఖంగా వెలువడింది, ఇది మోడిఫై గ్లోబల్ ఫిన్టెక్ విభాగంలో తన నూతన ఆవిష్కరణల ద్వా ఎ క ్ ఎ ధా ని ఎ ప్రతిబింబిస్తుంది. కొత్తగా వచ్చిన ఈ పెట్టుబడులు చైనా, భారతదేశం వంటి వేగంగా ఎదుగుతున్న మార్కెట్లలో మోడిఫై విస్తరణకు ఊపిరి అందిస్తాయి. గ్లోబల్ వాణిజ్యం మారుతున్న కొద్దీ, మోడిఫై వ్యాపారాల అభివృాఎద్ధికి అవసరమైన ఆర్థిక పరిష్కారాలను అందించడంలో ముందంజలో ఉంది, అని నెల్సన్ హోల్జ్నర్ అన్నారు. 2024లో ఫైనాన్షియల్ టైమ్స్ మరియు స్టాటిస్టా మోడిఫైను వేగంగా ఎదుగుతున్న యూరోపియన్ ఫిన్టెక్ కంపెనీలలో ఒకటిగా గుర్తించాయి, ఇది 2018 నుండి 1,800 కంపెనీలకు 3 బిలియన్ గ్లోబల్ ట్రేడ్ను సులభతరం చేసింది.

MODIFI
Modern Digital Trade Finance

# హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నివాసానికివెళ్ళి సమగ్ర ఇంటింటి సర్వేలో జిల్లా కలెక్టర్‌నుంచి పూర్తి వివరాలను సేకరించిన సర్వే సిబ్బంది

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా గురువారం సర్వే సిబ్బంది ప్రత్యేకంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నివాసానికి సర్వే సిబ్బంది వెళ్ళి,జిల్లా కలెక్టర్‌నుంచి పూర్తి వివరాలను సేకరించిన అనంతరం ఆయన ఇంటి గోడకు సర్వే స్టిక్కర్‌ను అతికించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.





# మహిళ అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ డివిజన్ భాగ్యలత కాలనీకి చెందిన పసుల సునీత గృహిణి. ఈ నెల 6వ తేదీన మధ్యాహ్నం క్రరీన్ కోసమని భర్త ప్రసాద్‌రావు బయటకు వెళ్లి తిరిగి వచ్చే సరికి, ఇంట్లో భార్య కనిపించలేదు. దీంతో చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ దొరకలేదు. గురువారం భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# వ్యక్తి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః విధుల కోసం వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకారం జిల్లాకు చెందిన దేవిరెడ్డి నాగేశ్వరరెడ్డి హయత్ నగర్ పరిధిలోని కుంట్లూర్ గ్రామంలో ఉంటూ స్థానికంగా ఉన్న నారాయణ జూనియర్ కాలేజీలో సూపవైజర్‌గా పని చేస్తున్నాడు. రోజూలాగానే ఈ నెల 2వ తేదీ రోజు రాత్రి కూడా విధుల్లో భాగంగా కాలేజీకి వెళ్లి తిరిగిరాలేదు. కాలేజీలో, చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో కొడుకు దేవిరెడ్డి రామ్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## 'ఏకం అర్ధనారీశ్వరం' మనోహరం...!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :' ఏకం అర్ధనారీశ్వరం 6.0' కార్యక్రమం బి.ప్రియాంక(శ్రీహిరణ్మయి నృత్యాలయ వ్యవస్థాపకురాలు) ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యోత్సవం మనోహరంగా సాగింది. శివ,శక్తి తత్త్వాలను ఈ నృత్యంలో చూపారు. 12జ్యోతిర్లింగాలు,చార్‌ధామ్,5పంచభూత లింగక్షేత్రాలను సందర్శించిన అనంతరం ఈ నృత్యరూపకాన్ని ప్రియాంక రూపొందించారు. శివ,శక్తి రూపాలను, క్షేత్రమహిమలను నేటి తరానికి తెలిపేందుకే ఈ నృత్యం రూపొందించామని ప్రియాంక తెలిపారు.తెలంగాణ సంగీత నృత్య అకాడమీ ఛైర్‌పర్సన్ ఆచార్య అలేఖ్యపుంజాల ,డా.పి.పసుమర్తి శేషుబాబు కూచిపూడి నృత్యగురువు, అమిగనత్రా(రచయిత్రి),విశేశ్ సిన్హాలు అతిథులుగా హాజరై ప్రియాంకను, పలునృత్యాలను ప్రదర్శించిన శ్రీహిర ణ్మయి నృత్యాలయ బాలలను అభినందించారు.

# రుద్రయాగ మహోత్సవం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కార్తీకమాస రుద్ర యోగ మహోత్సవంఈనెల 25 నుండి 30వరకు నిర్వహిస్తున్నట్లు నారాయణ చక్రవర్తి శర్మ(శ్రీ విద్యా ఉపాసకులు పూర్ణదీక్షాప రులు, శ్రీవిద్యా శక్తిపీఠం) ఓ ప్రకటనలో తెలిపారు. వేదవి దులైన బ్రాహ్మణులచే పంచాహ్ని క దీక్షగా రుద్రయాగం ఆరోరోజు మహాపూర్ణాహుతి, శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తు న్నామ న్నారు. శ్రీచక్రార్చన, నిత్యరు ద్రాభిషేకం, నిత్యహోమ ములు, నిత్య అన్నప్రసాద వితం ణఉంటుం దన్నారు.6305367686 నెంబర్‌కు సంప్రదించవ చ్చునని తెలిపారు. అలకాపురి,రామకృష్ణాపురం రోడ్డునెంబర్ 6 లో ఈ కార్యక్రమం శ్రీవిద్యాశక్తిపీఠములో నిర్వహిస్తున్నామని నారాయణ చక్రవర్తి శర్మ పేర్కొన్నారు.